క్లుప్తంగా

స్వచ్ఛత జీవన విధానం కావాలి



సత్తెనపల్లి: స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్చుకోవాలని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా అన్నారు. సత్తెనపల్లి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో శుభ్రతా పఖ్వాడాలో భాగంగా బుధవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు కూడా భాగస్వాములయ్యారు. ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్‌గుప్తా మాట్లాడుతూ శుభ్రత పాఠశాలలోనే కాకుండా ఇళ్లల్లో, వీధుల్లో, సమాజంలో కూడా అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు పరిసరాలను శుభ్రపరిచారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ

సత్తెనపల్లి: పట్టణంలోని తాలూకా సెంటర్‌లో గల అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షేక్ ఖాజా మొహిద్దీన్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ బీసీ సంఘం నాయకుడు పల్లపు ధర్మారావు, సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిక్కిలి శివ, పిల్లుట్ల ఆంజనేయులు, క్యాలిబర్ జానీ, తదితరులు ఉన్నారు.

యూరియా అధికంగా వాడొద్దు



అచ్చంపేట: పత్తిపంటలో యూరియా ఎక్కువగా వాడొద్దని, మోతాదును మించి వాడితే ఆకులు బాగా మెత్తబడి, పురుగు తినడానికి అనుకూలంగా తయారవుతాయని క్రోసూరు ఏడీఏ పి.మస్తానమ్మ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె మండలంలోని కొత్తపల్లిలో పత్తి పొలాలను సందర్శించారు. ప్రస్తుతం పత్తిపంటపై రసం పీల్చు పురుగులు, గులాబీరంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించినట్లు తెలిపారు. వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. అనంతరం ఆమె వేల్పూరులోని పురుగు మందు దుకాణాలలో యూరియా నిల్వలను తనిఖీ చేశారు. అచ్చంపేట ఏఓ పి.వెంకటేశ్వర్లు, సిబ్బంది రవిప్రకాష్, దివ్య, మణి, కమల, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



క్రోసూరులో విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): గ్రామంలో శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ కె.నగేష్, ఎస్ఐ సోమేశ్వరరావు, ఆయుర్వేద వైద్యులు పి.సరళ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కోసూరి రాంబాబు, కార్యదర్శి కన్నెగంటి కృష్ణమాచారి, రామబ్రహ్మాచారి, గుత్తికొండ వెంకటాచారి, చేపూరి వంశి, ముకుందాచారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

క్రోసూరు: చరాచర సృష్టికి మూల కారణం విశ్వకర్మ భగవానుడని ఆయన సృష్టించిన పంచ వృత్తుల ద్వారా విశ్వబ్రాహ్మణ వంశీయులు అనాది నుంచి నాగరిక సమాజానికి చేస్తున్న సేవలు నిరూపమానమని భారతీయ జనతా పార్టీ క్రోసూరు మండల అధ్యక్షుడు దమ్మాలపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. క్రోసూరు లోని బ్రహ్మంగారి గుడి వద్ద విశ్వకర్మ జయంతిని భారతీయ జనతా పార్టీ క్రోసూరు మండల అధ్యక్షుడు దమ్మాలపాటి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని రకాల చేతి వృత్తుల వారి సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాల అమలకు కృషి చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు, అధికారులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. భారత దేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచేలా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నరేంద్ర మోదీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సులోచన, సీనియర్ నాయకులు నారు శ్రీనివాస్ రెడ్డి, సేవా పఖ్వాడ్ కన్వీనర్ రాతు వేణు, కో కన్వీనర్ సుధాకర్, సాయి, క్రోసూరు వేణు, రావెళ్ల సౌజన్య, శ్రీరామ్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చాగంటివారిపాలెంలో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న సంఘసభ్యులు

వృత్తులన్నింటికీ ఆద్యుడు..

నకరికల్లు: సర్వలోకాల సృష్టికర్త విశ్వకర్మ వృత్తులన్నింటికీ ఆద్యుడని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రాళ్లబండి నాగేశ్వరరావు అన్నారు. విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నకరికల్లులో నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంగారు కొండలు, కార్యదర్శి తిప్పర్తి మణికంఠ, వేములూరి సుబ్బాచారి, ముక్కంటి, అల్లూరి మోహన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యం



సత్తెనపల్లిలో స్వస్థ్ నారీ అభియాన్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి: మహిళల ఆరోగ్య భద్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వెనుక గల అర్బన్ పీహెచ్‌సీ సెంటర్‌లో బుధవారం స్వస్థ్‌నారీ సశక్త్ పరియార్ అభియాన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం పై మహిళలకు అవగాహన పెంచటం, పోషకాహార విలువలను తెలుపటం, తల్లిబిడ్డలు ఆరోగ్యాలు మెరుగ్గా ఉండాలని సంకల్పించడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారన్నారు. అనంతరం పట్టణ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం వద్ద శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. వావిలాల స్మృతి వనంలో స్వాతంత్ర సమరయోధుడు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వావిలాల గోపాల కృష్ణయ్య జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఘురామ్‌నగర్ లోని తన కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు.

కోటనెమలిపురంలో...

రాజుపాలెం: మండలంలోని కోటనెమలిపురిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళలకు వైద్యశిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరాలు అక్టోబర్ 2వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆయుష్ సేవలను మహిళందరు వినియోగించుకోవాలని సూచించారు. ఆయుష్ డాక్టర్ కాంచన, సీహెచ్ఓ ప్రియదర్శిని, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రోసూరులో..

క్రోసూరు: మండలంలో గురువారం నుంచి 29 వరకు నిర్వహించే స్వస్థ నారీ స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జయప్రదం చేయాలని వైద్యాధికారులు డాక్టర్ గఫ్రూన్, డాక్టర్ మహమ్మద్ షాద్, డాక్టర్ సిరిచందనలు పేర్కొన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం క్రోసూరు పీహెచ్‌సీలో, 19వ తేదీన ఊటుకూరు, 20న క్రోసూరు రెండవ సచివాలయం పరిధిలో, 22న ఆవులువారి పాలెంలో, 22న పీసపాడు, 23 గుడిపాడు, 24 అనంతవరం 25 హసనాబాదు 26 బయ్యవరం, 27 దొడ్లేరు ఒకటవ సచివాలయం పరిధిలో, 29వ తేదీన క్రోసూరు మూడో సచివాలయం పరిధిలో, అందుకూరులో, నాగవరంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి శిఖాశ్యాంసన్ పాల్గొన్నారు.

రణభేరి కరపత్రం ఆవిష్కరణ



రాజుపాలెం విద్యా వనరుల కార్యాలయం ముందు రణభేరి కరపత్రం ఆవిష్కరించిన యూటీఎఫ్ నాయకులు

రాజుపాలెం: మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ రాజుపాలెం మండలశాఖ సంఘం ప్రతినిధులు రణభేరి కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. మండలశాఖ అధ్యక్షురాలు కె.గణేష్‌కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ఉపాధ్యాయుల సమస్యల్లో ఒక్కటి కూడా పరిష్కరించలేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను ప్రభుత్వం సమాజంలో దోషులుగా చిత్రీకరించే పని జరుగుతుందని తెలిపారు. మూడు నెలల నుంచి మినుమం టైమ్ స్కేల్ టీచర్లకు జీతాలు ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఈనెల 19వ తేదీవరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరిగే రణభేరికి ఉపాధ్యాయులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాయకులు కె.శ్రీనివాసరావు, కె.సురేఖ, బి.ఫణికుమార్, కె.శ్రీనివాసరావు, పి.నేతాజీ, తాతా, నాగరామారావు, డి.శ్రీనివాసరావు, కె.రత్తయ్య, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RANGA REDDY MADHIRA S/o Sri Ranga Reddy, aged 43 years, R/o. Chagantivaripalem, Muppalla Md, Palnadu District, A.P.-522408, changing Son's name from RAJA SHEKHAR REDDY (Old name) to MADHIRA RAJA-SEKHAR REDDY (New Name), RANGA REDDY (Old name) to RANGA REDDY MADHIRA (New Name), LAKSHMI (Old name) to MADHIRA LAKSHMI (New Name) shall hence forth he is being called as my for all purposes.

నడకతో ఎన్నో ఉపయోగాలు

ఏజీకేఎం వాకర్స్, హెల్త్ క్లబ్ కార్యవర్గ ప్రమాణం



ప్రమాణ స్వీకారం చేస్తున్న క్లబ్ బాధ్యులు

సత్తెనపల్లి: ఉరుకుల పరుగుల జీవితాల్లో కొంత సమయం నడకకు కేటాయించాలని, లేకుంటే దీర్ఘకాలిక జబ్బుల ముప్పు పొంచి ఉన్నట్టేనని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు చెలికాని సీతారామయ్య అన్నారు. పట్టణంలోని గుంటూరురోడ్‌లో గల అన్నం గురవమ్మ కృష్ణమూర్తి కళాశాల ప్రాంగణంలో ఏజీకేఎం వాకర్స్, హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో బుధ వారం ఆయన పాల్గొని మాట్లాడారు. వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2025 పెద్ది శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు నడవడం వల్లన బరువు తగ్గడంతో పాటు కేలరీల రూపంలో శక్తి ఖర్చవుతుందన్నారు. ఏజీకేఎం వాకర్స్, హెల్త్ క్లబ్ చైర్మన్ పుట్టి సాంబశివరావు మాట్లాడుతూ 2007లో అతి తక్కువ మందితో క్లబ్‌ను స్థాపించామని దినదిన ప్రవర్ధమానం చెంది ప్రస్తుతం 130 మందికి చేరిందన్నారు. ఏజీకెఎమ్ వాకర్స్, హెల్త్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు, క్లబ్ నూతన అధ్యక్షుడు కాపుగంటి శ్రీవెంకటరత్నం మాట్లాడారు. అనంతరం చెలికాని సీతారామయ్య నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ కార్యదర్శి ఉడుముల వెంగళ రెడ్డి, కోశాధికారి జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పోతుగంటి రామకోటేశ్వరరావు, రావెల చంద్రశేఖర్, గొర్రెపాటి సుధాకర్, జాయింట్ సెక్రటరీలు శిరసాల భుజంగరావు, తెంటు బాలాజీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొన్నారు.

పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ

క్రోసూరు: క్రోసూరు పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొగాకు వాడకం వలన కలిగే అనర్థాల పట్ల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అందుకూరు రోడ్డు సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఈకార్యక్రమాన్ని మోడల్ స్కూల్ సైన్సు విభాగం చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలిపారు. పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సత్కారం



పెదకూరపాడు: డీఎస్సీ – 2025కు ఎంపికై ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించబోతున్న మండలానికి చెందిన 14 మందిని ఘనంగా సన్మానించారు. పెదకూరపాడులో బుధవారం జరిగిన కార్యక్రమంలో డీఎస్సీలో ప్రతిభ చూపి, ఉపాధ్యాయ కొలువు పొందిన షేక్ కహీస్తా, కొరంపల్లి అనూషా, శనగపాటి శివలీల, కె.విజయలక్ష్మి, మన్నవ ఆశాజ్యోతి, షేక్ హుస్సేన్ బీ, కస్తూరి రాణి, వెంకట సౌజన్య, కొరంపల్లి వెంకటరావు, కేశం బాలకోటేశ్వరరావు, కుంభా నారయణ, చిర్రా నరేంద్రరెడ్డి, చాట్లకృష్ణ, అనుమల నాగమల్లేశ్వరరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు ఆర్తిమళ్ల రమేష్, ఏటూకూరి బ్రహ్మయ్య, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, అంద్ర ప్రసాద్, ఎంఈఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శీలంనేని సాంబశివరావు, ఏరువ బాలిరెడ్డి, రాయపూడి సాంబశివరావు, కాసారబాధ రూపలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధన కేంద్రం సందర్శన



అమరావతి: దేశవ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన అమరావతి వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని బుధవారం స్థానిక శ్రీ సరస్వతీ శిశు విద్యా మందిర్ విద్యార్థులు సందర్శించి వ్యవసాయ సంబంధిత విషయాలను ప్రత్యక్షంగా తిలకించారు. జీవన ఎరువుల తయారీ కేంద్రంలో జీవన ఎరువుల తయారీ పద్ధతిని వ్యవసాయ శాస్త్రవేత్త రవీంద్రారెడ్డి వివరంగా తెలియజేశారు. కృత్రిమ, రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. పాఠశాల హెచ్ఎం కోలా వెంకటేశ్వరరావు, వ్యవసాయ పరిశోధన కేంద్ర సిబ్బంది ప్రసాద్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పునరుద్ధరణ పనులు పూర్తి



పైపులైన్ల ద్వారా విడుదల అవుతున్న సాగునీరు

అచ్చంపేట: మండలంలోని గ్రంథశిరిలో ఎన్నో రోజులుగా మరమ్మతులకు నోచుకోక ఆగిపోయిన సత్తెమ్మతల్లి ఎత్తపోతల పథకం పునరుద్ధరణ పనులు పూర్తిచేసి బుధవారం స్కీము ఆయకట్టు కింద ఉన్న సేద్యపు భూములకు సాగునీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా స్కీము చైర్మన్ కిలారి రాజన్‌బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్కీము ఆగపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. స్కీము కింద 3500 ఎకరాల ఆయకట్టు భూములున్నాయన్నారు. మరమ్మతులకు కావలసిన నిధులు మంజూరయ్యే వరకు రైతులు ఇబ్బందులు పడకూడదని సొంతంగా రూ.25లక్షలు నిధులను సమకూర్చి పైపులైన్ల క్రమబద్ధీకరణ, మరమ్మతులు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసినట్లు చెప్పారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎంపీపీ స్వర్ణమ్మ భాయ్

పెదకూరపాడు: మహిళలు, పిల్లలు పౌష్టికాహారం తీసువాలని పెదకూరపాడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ పెద్ద ఇమాంబీ అన్నారు. మండలంలోని 75త్యాళ్ళూరు, పెదకూరపాడు గ్రామాల్లో పోషణ మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాంబి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయాలు, గుడ్లు, పాలు ఎక్కువగా తీసుకుంటే పోషణ ఎక్కువగా ఉండి తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాని ఎంపీపీ భూక్యా స్వర్ణమ్మభాయ్ సూచించారు. స్థానిక అచ్చంపేట-2 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆమె 8వ పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలలో వివరించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకవిలువలతో కూడిన ఆహారాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాణిక్యమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, హెచ్ఈ పార్వతి, సీహెచ్ఓ ఇన్యాసమ్మ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.

క్రోసూరు: క్రోసూరులోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం నుంచి పోషణ మాసోత్సవ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు ఐసీడీఎస్ క్రోసూరు సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి తెలిపారు. అక్టోబర్ 16 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

రైతులకు యూరియా పంపిణీ

సత్తెనపల్లి: మండలంలోని లక్కరాజు గార్లపాడు రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు యూరియా, డీఏపీ పంపిణీ చేశారు. 15 టన్నుల యూరియా, ఐదు టన్నుల డీఏపీ రావడంతో ఒక్కో రైతుకు రెండు కట్టలు చొప్పున యూరియాను 165 మంది రైతులకు పంపిణీ చేసినట్లు మండల ఏఓ బి.సుబ్బారెడ్డి తెలిపారు.